జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
నిజామాబాద్
మంగళవారం 26 నవంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :04

# బాలుర వసతి గృహంను ఆకస్మికంగా తనిఖీ



**రెంజల్, నవంబర్ 25(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలో గల షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహమును సోమవారం రోజున స్పెషల్ ఆఫీసర్ వాజీద్ ఉస్సేన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన రికార్డులను పరిశీలించారు. అనంతరం వంటశాలలో వంట సామాగ్రి పట్ల నాణ్యత వహిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.భోజనం విషయంలో నాణ్యత లోపించినట్లాయితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రజావాణికి 95 ఫిర్యాదులు



ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: నిజామాబాద్, నవంబర్ 25 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సారూ...జర కనికరించండి

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి

మానసిక వైకల్యంతో బాధపడుతున్న తమ 12ఏళ్ల కూతురికి పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని నందిపేట మండలం తల్వేద గ్రామానికి చెందిన మహేశ్, సాయవ్వ దంపతులు అధికారులను కోరుతున్నారు. తమ కూతురు అవంతికృప(12) మానసిక వైకల్యంతో జన్మించిందని, గత ఏడెనిమిదేళ్లుగా పింఛన్ కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా కనికరించడం లేదని కన్నీరు పెట్టుకున్నారు. సోమవారం కలెక్టరేట్ కు తమ కూతురితోపాటు వచ్చి పింఛన్ కోసం దరఖాస్తు అందజేశారు. ఇప్పటికే తమకు జన్మించిన ఇద్దరు పిల్లలు అనారోగ్యంతో చనిపోయారని, ఉన్న కూతురూ మానసిక వైకల్యంతో బాధపడుతోందని ఆ తల్లిదండ్రులు తెలిపారు.





# న్యాయవాదిపై దాడి ఖండించిన బార్ అసోసియేషన్

# పీసీసీ అధ్యక్షుడిని కలిసి సన్మానించిన టీఎన్జీవోఎస్ బృందం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ను హైదరాబాద్లోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం మహేష్ టీఎన్జీవో నూతన జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాశెట్టి సుమన్ కుమార్ ని అభినందించి, శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం సుమన్ కుమార్ ఉద్యోగుల సమస్యలపై చర్చించగా సానుకూలంగా స్పందించిన మహేష్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నుడా చైర్మన్ కేశ వేణు, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సహాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి, కేంద్రభాద్యులు పోల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గుడికందుల సంజీవయ్య, కోశాధికారి టి.దినేష్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్ ,ఉమా కిరణ్, ప్రకాష్, జాన్ వెస్లీ, శశికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన ..

# దుండగులను శిక్షించాలి

### - బిమ్ ఆర్మీ జిల్లా కార్యదర్శి బత్తుల కిష్టయ్య



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి అని బిమ్ ఆర్మీ జిల్లా కార్యదర్శి బత్తుల కిష్టయ్య డిమాండ్ చేశారు. రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని జగిత్యాల జిల్లాలో ఆదివారం విగ్రహ ధ్వంసం పై నిరసన తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో జగిత్యాల లో జరిగిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ధ్వంసాన్ని నిరసిస్తూ సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం భీమ్ ఆర్మీ జిల్లా కార్యదర్శి బత్తుల కిష్టయ్య, జిల్లా అధ్యక్షులు మదాలే అజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే మూల కారణం కావడం వలననే రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి విధులు నిర్వహిస్తున్నారని, ఎవరైతే అంబేద్కర్ విగ్రహానికి ధ్వంసం చేశారో ఆ దుండగులను వెంటనే అరెస్ట్ చేసి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు ఎక్కడా పునరావృతం కాకుండా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించాలని, అటువంటి నిందితులను కఠినంగా శిక్షిస్తూ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దుండగులపై ప్రభుత్వం చర్యలు తీసుకొకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాలు, నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కన్వీనర్ సిహెచ్ వెంకటరమణ, పట్టణ అధ్యక్షులు విజయ సాలంకే, సక్కి ప్రభాకర్, జి.సాయినాథ్, కే. అనిల్, మారుతి, దీపక్, సచిన్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా జిల్లాస్థాయి క్విజ్ పోటీలు




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** మేరా యువభారత్ మరియు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఈరోజు ఉదయం నుండి సుభాష్ నగర్ లోని నెహ్రూ యువ కేంద్ర కార్యాలయం లో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలో వివిధ కళాశాలలకు చెందిన 14 బృందాలు పాల్గొన్నాయి.

10 రౌండ్లలో రాజ్యాంగము సైన్స్ టెక్నాలజీ జనరల్ నాలెడ్జ్ ఇతర రంగాలకు సంబంధించిన ప్రశ్నలకు యువతి యువకులు పోటాపోటీగా సమాధానాలు చెప్పి ఉత్సాహపూరిత వాతావరణంలో పోటీలు పూర్తయ్యాయి.ఈ పోటీలో ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క మానసిక ఉల్లాసానికి ఈ క్విజ్ పోటీ ఎంతగానో ఉపయోగపడుతుందని ఇంకా ఏదో తెలుసుకోవాలనే ఆసక్తిని విద్యార్థుల్లో పెంచుతుందని ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నెహ్రూ యువ కేంద్ర బృందాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో డివిజన్ స్థాయిలో కూడా మరిన్ని పోటీలు నిర్వహించాలని ప్రభుత్వ ప్రైవేటు కళాశాల విద్యార్థులు అందరినీ భాగస్వామ్యం చేయాలని వారు సూచించారు.విశిష్ట అతిథిగా హాజరైన ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ధర్మానాయక్ మాట్లాడుతూ రాజ్యాంగం మనకు హక్కులతో పాటు విధులను కూడా ఇచ్చిందని హక్కులను వాడుకుంటున్న మనం విధులను కూడా నిర్వర్తించాలని అందుకోసము ఈ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా సంకల్పం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. పోటీల నిర్వాహకురాలు ,జిల్లా యువజన అధికారిని శైలి బెల్లాల్ మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా దేశవ్యాప్తంగా జిల్లా స్థాయిలో నిర్వహించబడుతున్న ఈ క్విజ్ పోటీల ముఖ్య ఉద్దేశము రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించడం కోసమేనని తెలిపారు. ఈ పోటీలలో కాకతీయ మహిళా జూనియర్ కళాశాల యువతి యువకుల బృందం ప్రథమ స్థానంలో మరియు ఎస్.ఆర్ కళాశాల యువతీ యువకుల బృందము ద్వితీయ స్థానంలో నిలిచారు. పోటీలలో పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలు మరియు మేరా యువభారత్ అందించిన నూతన సంవత్సర డైరీని అందించారు. ఈ కార్యక్రమంలో పలు జూనియర్ కళాశాల సిబ్బంది మరియు నెహ్రూ యువ కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# యాసిడ్ తాగి ఒకరి ఆత్మహత్య

**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ :** జీవితంపై విరక్తితో యాసిడ్ తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నగరంలో చోటు చేసుకుంది. 3వ టౌన్ ఎస్సై మహేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నాందేవ్వాడకు చెందిన రూపేశు 15ఏళ్ల క్రితం వివాహమైంది. అయితే మద్యానికి బానిస కావడంతో అతడి భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో జీవితంపై విరక్తి చెందిన రూపేశ్ సోమవారం ఉదయం ఇంట్లో యాసిడ్ తాగగా, గుర్తించిన తల్లి మమత జీజీహెచ్కు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం





**ప్రజా జ్యోతి ఆర్మూర్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలోని 19వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని నియోజకవర్గ ఇంచార్జ్ వినయ్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైసచైర్మన్ షేకమున్ను, ఏఎంసీ ఛైర్మన్ సాయిబాబాగౌడ్, ఆర్మూర్ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ అగర్వాల్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్వొకేట్ ఖాసీంపై దాడి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైం:** నిజామాబాద్ నగరానికి చెందిన అడ్వొకేట్ ఖాసీంపై ఆయన కార్యాలయంలోనే ఇద్దరు దాడి చేశారు. ఖాసీం ఆఫీస్ పక్కన ఉన్న స్థలం కొనుగోలు తరువాత వివాదం చెలరేగింది. పక్కింటి వారు పాత గోడను కూలగొట్టి కొత్త గోడ కట్టేందుకు ఖాసీంను సంప్రదించగా ఆయన ముందు అంగీకరించినా ఆ తరువాత దాటవేస్తూ వచ్చాడు. ఈ విషయంలో ఆదివారం రాత్రి చోటు చేసుకున్న వాగ్వాదం దాడికి దారి తీయగా, ఆయనపై పలువురు దాడి చేశారు. లాయర్లు సోమవారం విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రెండో టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# న్యాయవాదిపై దాడి కేసులో ముగ్గురిపై కేసు




**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైం :** న్యాయవాది ఖలీద్ పై జరిగిన దాడి కేసులో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు 2వ టౌన్ ఎస్సై యాసద్ అర్సాద్ తెలిపారు. ఖిల్లాలోని న్యాయవాది ఖాసీంకి సంబంధించిన ఒక షట్టర్ రూమ్ ను తమకు అమ్మాలని అర్షద్ ఖాన్, ముజఫర్ ఖాన్, ముజాహిద్ ఖాన్ అనే ముగ్గురు చాలా రోజుల నుంచి అడుగుతున్నారన్నారు. ఆదివారం రాత్రి అర్షద్ ఖాన్, అతని ఇద్దరు కొడుకులు న్యాయవాది ఖాసీం తన షట్టర్ లో ఉండగానే అతనితో వాగ్వాదానికి దిగారన్నారు. నువ్వు షట్టర్ మాకు అమ్మి ఇక్కడి నుండి వెళ్లిపోవాలని అతనిపై దాడి చేసినట్లు తెలిపారు. దీంతో న్యాయవాది కొడుకు ఖలీద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.


## డిసెంబర్ 2న ధర్నాకు తరలిరావాలి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కారంచాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 2న కలెక్టరేట్ వద్ద నిర్వహించతలపెట్టిన అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) ధర్నా వ్యవసాయకూలీలు తరలి రావాలని ఏఐకేపీఎంఎస్ నాయకులు ఆర్ రమేశ్, బి బాబన్న పిలుపునిచ్చారు. మండలంలోని రావుట్ల, తూంపల్లిలో సోమవారం ధర్నాకు సంబంధించి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయకూలీల సమస్యల పరిష్కారానికి ఏఐకేపీఎంఎస్ రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని, ఈ నేపథ్యంలో సిరికొండ మండల కమిటీ ఆధ్వర్యంలో రావుట్ల, తూంపల్లి గ్రామాల్లో రెండు బృందాలుగా ఏర్పడి ఐదు రోజులుగా ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉపాధి కరువైన వ్యవసాయ కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ కార్మికులు ఏఐపీకేఎంఎస్ చేపడుతున్న ఆందోళనల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజవంతం చేయాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా, డివిజన్, మండల నాయకులు ఆర్ దామోదర్, బి కిశోర్, జి సాయారెడ్డి, ఈ రమేశ్, ఎం లింబాద్రి, బి బాలకిషన్, ఎస్ కిశోర్, కే ఆశిష్, జె బాల్ రెడ్డి, జె ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల వేదిక జిల్లా కమిటీ ఎన్నిక

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** మానవ హక్కుల వేదిక జిల్లా కమిటీ



నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి మాధవరావు పర్యవేక్షణలో బోధన్ లో జరిగిన ఏడో జిల్లా మహాసభలో కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గడ్డం గంగులు(బోధన్), ఉపాధ్యక్షులుగా ఎండి అహ్మద్(బోధన్), పిట్ల సరిత(నిజామాబాద్), ప్రధాన కార్యదర్శిగా గొంట్యాల రమేష్(నిజామాబాద్), సహాయ కార్యదర్శులుగా వేములపల్లి అరుణరేఖ (నిజామాబాద్), ఎస్.జగన్(ఆర్మూర్), కోశాధికారిగా ఆకుల సత్యనారాయణ (నిజామాబాద్), కార్యవర్గ సభ్యులుగా మీనా సహనీ(నిజామాబాద్), అరుణ్ కుమార్(బోధన్), మారుతి (బోధన్), జి. శ్రీనివాస్(బోధన్), జి.అన్వేష్ (నిజామాబాద్), పోచన్న, రామాగౌడ్, కృష్ణ గోపాల్ రావు, నరేందర్ ఎన్నికయ్యారు.

## సర్వే పేరిట సంక్షేమ పథకాలను ఎగ్గొట్టే ప్రయత్నం

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**సర్వే పేరిట సంక్షేమ పథకాలను ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. వేల్పూర్ లో ప్రశాంత్ రెడ్డి ఇంట్లో అధికారులు సోమవారం కుల గణన సర్వే నిర్వహించారు. కాగా.. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేను వ్యతిరేకిస్తూ మాట్లాడిన వీడియోను అధికారులకు వినిపించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ఎలా సర్వే చేపడుతున్నారని సర్వేకు వచ్చిన అధికారులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. సర్వే తో ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు నిలిచిపోయినా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.




# న్యాయవాదిపై దాడి ఖండించిన బార్ అసోసియేషన్

## దుండగుల అరెస్టుకు డిమాండ్ బారీ బైక్ ర్యాలీ








**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**నిజామాబాద్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది మహమ్మద్ ఖాసీమ్ పై ఖాన్ బ్రదర్స్ భౌతిక దాడి చేయడాన్ని నిరసిస్తూ జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ హాల్ లో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలోని ఖిల్లారోడ్ ప్రాతంలో ఉన్న న్యాయవాది మహమ్మద్ ఖాసీమ్ కార్యాలయ స్థలాన్ని అమ్మివేయాలని లేదంటే చంపివేస్తామని బెదిరించి,ఆదివారం ఖాసీమ్ కార్యాలయంలో ఉన్న సమయంలో అర్షద్ ఖాన్,ముజఫర్ ఖాన్,ముజాయిద్ ఖాన్ దాడి చేసి తీవ్రంగా గాయపరచడం వారి గుండాగిరిచేయడం పట్ల నిరసన వ్యక్తం చేశారు.ఖాన్లపై అనేక క్రిమినల్ కేసులు ఉన్నాయని వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఖాసీమ్ కార్యాలయం స్థలాన్ని అమ్మాలని దుర్మార్గపు చర్యకు దిగడం సహించారానిదని ఆయన అన్నారు. నేరపూరిత కుట్రచేసి, ఒక ప్రణాళిక ప్రకారం హిసించడం ఖాన్ బ్రదర్స్ క్రూరత్వానికి నిదర్శనమని ఆయన అన్నారు. నిజామాబాద్ నగరంలో ఖాన్ సోదరుల మాఫియా రౌడీఇజం అకృత్యాలు అరాచకాలు నిజామాబాద్ నగరంలో పెరిగిపోయారని వాట తక్షణమే అరికట్టాలని పోలీసులు పోలీసులు తక్షణమే చర్యలు తీసుకొని నగరంలో శాంతిభద్రతలు కాపాడాలని రాష్ట్రంలో న్యాయవాద ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని జగన్ డిమాండ్ చేశారు, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా తమ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులపై జరుగుతున్న భౌతిక దాడులను ఎదుర్కోవడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం నూతన చట్టం తయారు చేస్తున్నదని తెలిపారు. భూమిని అమ్మడం,అమ్మకపోవడం భూయాజమని ఇష్టమని ,అమ్మలేదని భౌతిక దాడులు చేయడం అన్యాయమని అన్నారు. ఖాన్ బ్రదర్స్ క్రూరత్వంపై సమగ్ర నేరవిచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.సీనియర్ న్యాయవాదులు ఎర్రం గణపతి, తుల గంగాధర్, పరుచూరి శ్రీధర్ తదితరులుమాట్లాడుతూ ఖాసీమ్ కు అండగా న్యాయవాద సమాజం అండగా నిలబడుతుందని తెలిపారు. ఖాసీమ్ తమ్ముడు,న్యాయవాది మహమ్మద్ షాదుల్లా ,ఖాసీమ్ కుమారుడు, న్యాయవాది మహమ్మద్ ఖాలీద్ ,ఖాన్ బ్రదర్స్ హింసించిన తీరును వివరించారు.

**ఎ. సి.పి కి వినతిపత్రం....**

సమావేశం అనంతరం వందల సంఖ్యలో న్యాయవాదులు జిల్లాకోర్టు ఆవరణ నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. తిలక్ గార్డెన్, గాంధీ చౌక్, అహ్మది బజార్ మీదుగా ఖిల్లా రహదారి పక్కన గల న్యాయవాది మహమ్మద్ ఖాసీమ్ కార్యాలయం చేరుకుని కార్యాలయంను పరిశీలించారు. తిరిగి ర్యాలీ గా సర్దార్ వల్లభాయ్ పటేల్ చౌరస్తా, పులాంగ్ చౌరస్తా నుండి ప్రగతి ఆసుపత్రికి చేరుకుని వైద్య చికిత్స పొందుతున్న ఖాసీమ్ ను పరామర్శించారు. అక్కడి నుండి నిజామాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రాజా వెంకటరెడ్డి కార్యాలయంలో ఆయన నను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. దాడికి పాల్పడిన ఖాన్ బ్రదర్స్ ను వెంటనే అరెస్ట్ చేయాలని,నేర విచారణను త్వరితగతిన పూర్తి చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేయాలని కోరారు.కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు రాజు,ప్రధాన కార్యదర్శి వసంత్ రావు,కార్యదర్శి సురేష్ దొన్పాల్,కోశాధికారి దీపక్,న్యాయవాదులుఅపూర్వ, గంగోనే కవిత,మానిక్ రాజు,కృష్ణనంద్, ఆశ నారాయణ, పడిగెల వెంకటేశ్వర్ మాజీ పిపి మధుసుధన్ రావు, హరిప్రసాద్, వి.భాస్కర్, శ్యామ్ బాబు అయ్యూబ్ సదుల్ల ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా అభివృద్ధికి, రైల్వే సంస్థకు , కేంద్ర ప్రభుత్వం నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించాలి సిపిఎం రాష్ట్ర నాయకుల డిమాండ్.

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** సోమవారం రోజున సిపిఎం పార్టీ రెండవ రోజు రాజకీయ శిక్షణ తరగతుల్లో భాగంగా బోధించటానికి వచ్చిన సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ మాట్లాడుతూ. జిల్లా అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు నిధులను కేటాయించాలని జిల్లా వ్యవసాయ అభివృద్ధిలో ముందుకు పోవాలంటే రైల్వే రంగానికి ఆర్మూర్ నుంచి అదిలాబాద్ రైల్వే లైన్ ఏర్పాటు చేయటానికి బోధన్ టు బీదర్ రైల్వే లైన్ ఏర్పాటు కొరకు నిజాంబాద్ నుండి హైదరాబాద్ డబల్ గేజ్ లైన్ నిర్మాణానికి తగిన నీ నిధులను కేంద్ర ప్రభుత్వం ఈ పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కేటాయించాలని అప్పుడే ఈ జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చిన వారవుతారని ఆయన తెలిపారు. గత ఎన్నికల కన్నా ముందు నిజాంబాద్ జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తామన్న పసుపు బోర్డును ఐదు సంవత్సరాల కాలంలో ఏర్పాటు చేయకపోగా ఎన్నికల కన్నా ముందు ప్రధానమంత్రి తో మరొకసారి ప్రకటన చేయించి ఎన్నికల్లో ఓట్లు వేయించుకొని గెలిచిన ఈ కాలంలో కూడా జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టకపోవడంతో జిల్లా రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అనేక సందర్భాల్లో గిట్టుబాటు ధర లభించక నష్టపోతున్నారని అందువల్ల ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పాటుకు వెంటనే చర్యలు తీసుకొని కేటాయించాలని డిమాండ్ చేశారు. జక్రాన్ పల్లి ప్రాంతంలో ఏర్పాటు చేస్తామన్న విమానాశ్రయానికి భూమి కేటాయింపు




జరిగినప్పటికీ నిధులను కేటాయించకుండా నిర్లక్ష్యం చేయటం సరైనది కాదని వెంటనే నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూర్జహాన్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈరోజు క్లాసుల్లో పార్టీ జిల్లా నాయకులు సురేష్, విగ్నేష్, సుజాత, నన్నే షాప్, గంగాధర్, సాయిలు, ఎల్లయ్య, శ్రీనివాస్ తదితరులతోపాటు పాల్గొన్నారు. అనంతరం పార్టీ విధానాలకు ఆకర్షితులై పార్టీ ప్రజా సంఘాల్లో పనిచేయటానికి అడ్వకేట్ మంజిత్ సింగ్ సిపిఎం పార్టీలో చేరటం జరిగింది. ఆయనకు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ చట్టం జరిగింది.

## మహిళలకు చట్టాలపై అవగాహన అవసరం

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** సమాజంలో మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలని జిల్లా న్యాయ సేవాసంస్థ ఛైర్మన్ పద్మావతి, డీఎంహెచ్వో రాజశ్రీ పేర్కొన్నారు. వర్డ్ ఆధ్వర్యంలో నగరంలోని మెప్మా కార్యాలయంలో అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినం సందర్భంగా కార్యక్రమం నిర్వహించగా వారు మాట్లాడారు. ముందుగా కంఠేశ్వర్ నుంచి జిల్లాపరిషత్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వర్డ్ ప్రాజెక్ట్ మేనేజర్ రాజేశ్, ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ ధర్మేంద్ర, కౌన్సిలర్ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.



# ఎక్కడైతే మహిళలను గౌరవించబడతారో అక్కడ దేవతలను పూజించినట్టే






**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**
ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారు అక్కడ దేవతలను పూజించినట్టేనని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బస్వారెడ్డి పేర్కొన్నారు.. కుటుంబంలోని మహిళల మధ్య సఖ్యత సమన్వయం ఉన్నప్పుడు ఎలాంటి సమస్యలు తలెత్తలేవని వారు తెలిపారు... నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ఆవరణలో గల జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళ హింస వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రికన్స్ట్రక్షన్ నిర్వహించ బడుతున్న సఖి వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి, ట్రైనీ కలెక్టర్ సాకేత్ కుమార్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బస్వా రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి మరియు రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు సూదం లక్ష్మి హాజరయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టిలో మహిళకు ఓ గొప్ప స్థానం ఉందని మహిళను గౌరవించుకోవడం జరుగుతుందన్నారు.. ఎక్కడైతే స్త్రీ గౌరవింపబడుతుందో అక్కడ దేవతను పూజించినట్టు వారు చెప్పారు.. కానీ ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ ఇంకా మహిళలపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడైతే కుటుంబంలో అమ్మాయి అబ్బాయి అని తేడా చూపిస్తూ పెంచడం వలన కూడా ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని వారు చెప్పారు.. ఎప్పుడైతే తల్లిదండ్రులు ఆడవారి పట్ల గౌరవంగా ఉండడం గౌరవంగా నడుచుకోవడం మంచి నడవడిక పద్ధతులు నేర్పినట్లయితే అదే నడవడికతో పిల్లలు సమాజంలో ఉంటారని తెలిపారు.. అదేవిధంగా కుటుంబంలో కుటుంబ పెద్దలను పిల్లలు గౌరవిస్తే అది చూసి ముందు తరాల పిల్లలు కూడా గౌరవించడం నేర్చుకుంటారని తెలిపారు. ముఖ్యంగా ఎప్పుడైతే మహిళలు గౌరవింపబడతారో అప్పుడు సమాజంలోని మహిళలను కూడా గౌరవంగా చూడడం జరుగుతుందని వారు చెప్పారు.. మహిళల సంరక్షణార్థం ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన ఇంట్లో పెద్దలు మంచి చెడు చెప్పకపోతే ఇలాంటి నైతిక విలువలు కోల్పోయి మహిళలపై దాడులకు పాల్పడుతా రని తెలిపారు..సుమారు కొన్ని వేల కేసులు గృహహింస కేసులు, వరకట్న వేధింపుల కేసులు నమోదు కావడం బాధాకరంగా ఉందని న్యాయమూర్తి పద్మావతి ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని కేసులు నమోదు కావడానికి






కారణం కూడా ఇంట్లో పెద్దలు చిన్నపాటి సమస్యలు సైతం చూసి చూడనట్లు వ్యవహరించడం కలుపుకొని పోవడంతో కేసుల వరకు వెళ్ళవని వారు చెప్పారు.. అనవసరంగా కేసుల బారిన వెళ్లి ప్రశాంతమైన జీవితాన్ని పాడు చేసుకోవద్దని సూచించారు.. ఒక కుటుంబం నిలవాలంటే ఇంటి పెద్దల బాధ్యత ముఖ్యంగా ఉంటుందని మరోసారి గుర్తు చేశారు.. ఈ సందర్భంగా చిన్నారులు మహిళలు ప్రదర్శించిన నాటక ప్రదర్శనలు అబ్బురపరిచాయి.. పలువురు మహిళలను అలాగే నాటక ప్రదర్శన చేసిన చిన్నారులను మరియు వివిధ రంగాల్లో సేవలు అందించే

మహిళ లను ఘనంగా సన్మానించారు..వీరిలో వెద్య రంగం %ణతీ% రోహిణి,







న్యాయవాది వసంత కుమారి, టీచింగ్ %చీ%.విమల %ఝుఝుఝు% సేవా రంగం లో లక్ష్మి దేవి, స్పోర్ట్స్ రంగంలో శ్రీవాణి, పరిశ్రమిక రంగంలో లత లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, సఖి అడ్మినిస్ట్రేషన్ భానుప్రియ, కౌన్సిలర్లు, సఖి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏఐపికెయంస్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం.

**రెంజల్, నవంబర్ 25(ప్రజాజ్యోతి ):**
రెంజల్ మండల కేంద్రంలోని బోర్గం గ్రామంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలోప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో చెప్పిన విధంగా వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000రూపాయలు మరియు వ్యవసాయ కూలీ పనులు చేసే కార్మికులకు ఐడి కార్డులు ఇచ్చి నెలకు 4000రూపాయల పెన్షన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఒడ్డెన్న, కార్యదర్శి షేక్ నసిర్,మండల కోశాధికారి సిద్ద పోశెట్టి,అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు పుట్టి నాగన్న,కార్యకర్తలు సాయిలు, రవి, రమేష్, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

